# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 62 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 24, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రికి వరద బాధితుల కోసం 50 లక్షల చెక్ అందించారు. తన AMB సంస్థ తరుపున మరో 10 లక్షలు చెక్ కూడా సి.ఎం కు మహేష్ దంపతులు అందచేసారు. మహేష్ గెటప్ చూసిన వారు ' ఆధునిక అల్లూరి ' అని కామెంట్ చేస్తున్నారు.

## త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రి గద్వాలకు ప్రాజెక్టుల పరిశీలనకు సందర్శిస్తారు: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన కర్ణాటక మంత్రి బోస్ రాజ్, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కర్ణాటక రాష్ట్ర మంత్రి బోస్ రాజ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. నీటిపారుదల శాఖ మంత్రి తో కర్ణాటక మంత్రి బోస్ రాజ్ గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అంతరాష్ట్ర ప్రాజెక్టుపై చర్చించారు.
గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టును అంతరాష్ట్ర ప్రాజెక్టుగా మార్చే విధంగా దూరదృష్టితో ఆలోచించి భవిష్యత్తులో సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని కర్ణాటక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు రైతులకు భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా ఉండే విధంగా ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది తెలిపారు.

గద్వాల ప్రాంతంలో ప్రజలకు వేసవి కాలంలో కూడా రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా చూసే విధంగా ముందు చూపుతో ఆలోచించి తెలంగాణ కర్ణాటక రాష్ట్రం ప్రజల మేలు కోసం



రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో సమావేశమైన కర్ణాటక నేటి పారుదల శాఖ మంత్రి బోసు బాబు

రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీటిపారుదల అధికారులతో కలిసి చర్చించడం జరిగింది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

అదేవిధంగా రాష్ట్ర సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కూడా కర్ణాటక మంత్రి బోసు రాజ్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి ప్రాజెక్టు సంబంధించిన విషయాలను చర్చించి త్వరగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి త్వరలోనే గద్వాలలో ప్రాజెక్టు నిర్మాణం పనులను సందర్శించడానికి వస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, వాసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...

**కూకట్‌పల్లి ఇన్చార్జి బండి రమేష్‌తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా జరిగాయి. పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జి వి ఆర్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబెర్స్ ఫణింద్ర కుమార్, దేవ సహాయం రవి, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి,కనకయ్య ముదిరాజ్, నితీష్ గౌడ్, మొయిజ్, రాజు ముదిరాజ్, మనీ,శ్రీకాంత్ గుప్తా, దగడ్ రాజు, సోను, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కుమ్మ బాబురావు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.






## యూట్యూబ్‌లకు నియమ నిబంధనలు, అనుమతులు అవసరం

**అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సమావేశం**

**వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు : తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హోటల్ టూరిజం ప్లాజాలో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ & బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు.న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాలపై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడంపట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్‌లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చునే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం




వ్యక్తం అయ్యింది.
ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జివిస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.

సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే.శ్రీనివాస్, ముఖ్యమంత్రి సిపిఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ,ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా,ఎం.ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ,సోమయ్య,పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్,మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## టీటీడీ దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిని అపవిత్రం చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలి

**- బిజెపి నాయకురాలు కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి మాధవి లత**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన చిలుకూరు బాలాజీ ప్రధానార్చకులు సీఎస్ రంగరాజస్వామి**

**దేవాలయాలలో రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా చేయాలి**

**మొయినాబాద్ సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** టీటీడీ దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిని అపవిత్రం చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని బిజెపి నాయకురాలు కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి మాధవి లత కోరారు. సోమవారం మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో తిరుమల తిరుపతి ప్రసాదంలో కల్తి నెయ్యి వాడకం పై చిలుకూరు బాలాజీ దేవాలయాన్ని దర్శించుకున్న బిజెపి నాయకురాలు మండలంలోని శ్రీ చిలుకూరు బాలాజీ స్వామిని దర్శించుకున్న హైదరాబాద్ కంటెస్టెడ్ ఎంపీ బిజెపి అభ్యర్థిని మాధవి లత ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ దేవాలయం లో ఆమె 9 ప్రదక్షిణలు చేసి స్వామివారి దర్శించుకోనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... మానవ జన్మ ఎత్తి మనుషుల పట్లనే కాక దేవుని పట్ల కూడా అన్యాయం చేయడం ఇప్పుడే చూస్తున్నానని అలా చేయడం మానవ జన్మే కాదు రాక్షస జన్మ.కొన్ని జన్మల క్రితం హైందవ మతం లో జన్మించి డబ్బుల గురించి గొర్రెలు మతమార్పిడి చేయడం ఆలాగే ఆ వేంకటేశ్వరుని ప్రసాదంలో మాంసాన్ని కలపడం మహా పాపం.హైందవ ధర్మంలో పుట్టిన అని ఒక హైందవరాలుగా నా ధర్మాన్ని నేను పాటిస్తూ ఆయన నామ స్మరణ చేస్తూ వైష్ణవ దేవాలయం దర్శించుకుంటూ 26 వరకు తిరుమల చేరుకొని తిరుమలకు కాలి నడకన వెళ్లి నా వినతి పత్రాన్ని స్వామీ వారికీ అందిస్తాను.ఆయన కారణజన్ముడై ఉంటాడు ఆయనకు ఇచ్చేది నేను ఒకటే సమాధానం చిటికెడు విషాన్ని ఒక కుండలోని పాలల్లో వేసిన అది పూర్తిగా మలినం అయిపోయినట్టు చిటికెడు



పంది కొవ్వు వేసిన అది పాపమే అవుతుందని ఆమె అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో ఉండే నెయ్యిని అపవిత్రం చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని
చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగినటువంటి పవిత్రమైన సంఘటనకు ఆయన చిలుకూరి బాలాజీ దేవస్థానంలో 9 ప్రదక్షిణాలు చేసి ఆ స్వామి వారిని క్షమాపణలు కోరారు దేవాలయాలలో రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా స్వామి వారి సేవలో ఉన్నవారికి నైవేద్యం ప్రసాదాలను నిర్ణయించే అధికారం స్వామివారి సేవలందించే వారికి నిర్ణీత అధికారం ఇవ్వాలని ఆయన తెలిపారు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు దేశ ప్రధానమంత్రి ఈ యొక్క దేవాలయాలపై ఇలాంటివి ఎక్కడ జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు దేవాలయాలలో నెయ్యికి బదులుగా పంది కొవ్వు, జంతువుల కళేబరాల నుండి తీసిన కొవ్వు ఫామ్ ఆయిల్ తో కలిపి నాసిరకమైన నెయ్యిని వాడి అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన మండపడ్డారు.

ఇలాంటివి మరలా జరగకుండా ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దేశ ప్రధాని ప్రత్యేక చొరవ తీసుకొని ఇలాంటివి పునరావత్వం కాకుండా చర్యలు తీసుకోవాలని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామికోరారు.



## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గండిపేట,సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** మహిళలు స్వయం శక్తితో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సోమవారం డ్వాక్రా సంఘాలకు స్వయం ఉపాధి కింద ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం అందించింది. పర్యావరణ కోసం కూడా ఈ కార్యక్రమం చేయూత నివ్వనుంది. డ్వాక్రా సంఘాల మహిళలు గ్రూపుగా ఏర్పడి విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ఖానాపూర్ లో ఏర్పాటు చేసుకున్నారు.

ఇందులో ప్రత్యేకత ఏమిటంటే ఈ మహిళలు తయారు చేస్తున్న విస్తరాకులు ప్లాస్టీ తో కాకుండా ఆకులతో తయారుచేయడమే. దీని ద్వారా పర్యావరణాన్ని కూడా పరిరక్షించవచ్చు.

ఈ విస్తరాకులను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం వల్ల మహిళలు ఆర్థిక స్వేచ్ఛను పొందుతారు. వానాపూర్లో మహిళలు ఏర్పాటుచే సుకున్న ఈ కేంద్రాన్ని సోమవారం రాజేంద్రనగర్ నియోజ కవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.కొని వారికి బలం చేకూర్చాలని ప్లేట్లు వాడడం వలన క్యాన్సర్తో ఇలాంటి ప్లేట్లు వాడడమే ఉత్తమ అన్నారు. రంగారెడ్డి జిల్లాలోనే మొట్టు కంలో భాగంగా శ్రీ లక్ష్మీ స్వయం కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

పథకాన్ని ఉపయోగించుకొని స్వయం సమ్మ ళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్ , విజేత, లక్ష్మీ ప్రవల్లిక కిరణ్, మాజీ టి.కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్యాతం అశోక్, పెద్దపులి కృష్ణ, నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి జన్మదిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కొడిగంటి చంద్రారెడ్డి

## మాజీ మంత్రి మహేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**శంషాబాద్, సెప్టెంబర్ 23( నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి నివాస గృహానికి వెళ్లి పుష్పగుచ్ఛని అందజేసి శాలువాతో సన్మానించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో మహేందర్ రెడ్డి కీలకపాత్ర వహించారని ఆయన పుట్టినరోజు జిల్లా ప్రజలందరికీ పండుగ లాంటిదని వారు పేర్కొన్నారు. పేద ప్రజలకు సేవ చేస్తూ మహేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చంద్ర రెడ్డి. వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## ఢిల్లీ డిఎస్‌యుఐ ఎన్నికల ప్రచారంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల ప్రచారం లో సోమవారం గద్వాల్ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎన్ ఎస్ యూ ఐ తరపున అభ్యర్థులుగా ఉన్న అధ్యక్షులు మరియు కార్యదర్శులు రోనాక్ ఖాత్రి మరియు నమ్రత పాటు ఢిల్లీ లోని పలు కళాశాలలు, హాస్టల్‌లలో తిరిగి ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికలకు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికల లో ఎన్ ఎస్ యు ఐ అభ్యర్థుల విజయం కోసం వెంకటేష్ తన అనుచరులతో కలిసి ఢిల్లీ లోని పలు యూనివర్సిటీలో మరియు కళాశాలలో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో అలంపూర్ నియోజకవర్గం అధ్యక్షులు ప్రకాష్ యోనా, ప్రభు, శివ, రాము, శివరాం తదితర నాయకులు పాల్గొన్నారు.



ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ పక్షాన విద్యార్థి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా ఎంఎస్‌యుఐ అధ్యక్షులు వెంకటేష్

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ కురువ హన్మంతు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడివుందని గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ కురువ హన్మంతు అన్నారు. సోమవారం గద్వాల మార్కెట్ యార్డును ఆయన సందర్శించి రైతులతో కలిసి మాట్లాడారు. అమ్మకానికి తీసుకవచ్చిన వేరుశనగ, ఆముదంను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ కురువ హన్మంతు మాట్లాడుతూ రైతులు మార్కెట్ సరుకును తీసుకువచ్చే ముందు సరుకును అరబెట్టి, శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. గద్వాల మార్కెట్‌కు 4,790 బస్తాల వేరుశనగ, 210 బస్తాల ఆముదాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నరసింహ, డైరెక్టర్లు సి. అంజనేయులు, తిరుపతన్న, లలితమ్మ , రైతులు పాల్గొన్నారు.



మార్కెట్లో వేరుశనగను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు

## ప్రజా వాణిలో ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

### ప్రజావాణికి 60 ఫిర్యాదులు: జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ సంతోష్‌కు తమ సమస్యను వివరిస్తున్న బాధితులు

# అక్రమ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే తొలగించాలని డిప్యూటీ కలెక్టర్‌కు చంద్రారెడ్డి వినతి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తక్షణమే తొలగించాలంటూ సోమవారం పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ చంద్రావతిని కలిసి వినతినందిస్తూ విజ్ఞప్తి చేయడంతో పాటుగా ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు . అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా నిత్యం లక్షల లీటర్ల తోడేస్తూ మౌలిక వనరులకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇదే విషయం పలుమార్లు సంబంధిత విభాగాల అధికారులకు వినతుల అందించి సమస్యను పరిష్కరించాలని విన్నవించినా అధికారులు మాత్రం వాటర్ ప్లాంట్ లపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కి కూకట్ పల్లి మండల తహసిల్దార్ కు స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన వాటర్ ప్లాంట్లను తొలగించడంలో విఫలమవుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పలువురు సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల పక్షాన నిలబడడంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఆడింది ఆటగా పాడింది పాటగా నిత్యం లక్షల లీటర్లతో వ్యాపారం చేస్తున్నారు ఒక్క పాపిరెడ్డి నగర్ లోనే సుమారు ఐదు వాటర్ ప్లాంట్ లు యెదేచ్ఛగా కొనసాగుతున్నాయి. రోడ్ నెం.15 బ్లాక్ బి, సి, రోడ్ నెం.16 బ్లాక్ సి తో పాటుగా రోడ్ నెంబర్ 01, బ్లాక్ సి లో మరో వాటర్ ప్లాంట్ అక్రమంగా నడిపిస్తున్నారు. తహసిల్దార్ ఆదేశాలతో ఆర్ఐ వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి పరికరాలను ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకువెళ్లిన మరుసటి రోజు సీజీలను తొలగించి సైతం వాటర్ ప్లాంట్లను కొనసాగిస్తున్నారంటే ప్లాంట్లు నిర్వాహకులు ఏ మేర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారో అర్థమవుతుంది. ఇందులో ఒక హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా సీజీలను తొలగించి ప్లాంట్లను నిర్వహిస్తున్న నిర్వాహకులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదీగాక వారికి పూర్తిస్థాయిలో సహకరించడంతో ప్రజలకు చెందాల్సిన మౌలిక వనరులు (భూగర్భ జలాలు) అడుగంటి పోతున్నాయి.

నిత్యం బస్తీలో నీటి సమస్యలు పెరుగుతూనే ఉన్నాయని డిప్యూటీ కలెక్టర్ చంద్రావతికి వివరించారు కార్యక్రమంలో బస్తీ నేతలు కె.వి రాజు, భగవంత రెడ్డి, మొగుళ్లను కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులను నియమించాలి:విద్యార్థుల డిమాండ్

### పాఠశాలకు తాళంవేసి నిరసన వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువులు ముందుకు సాగడం లేదని ఆరోపిస్తు సోమవారం గట్టు మండలం అరగిద్ద గ్రామ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అరగిద్ద గ్రామ ప్రజలు చేస్తున్న నిరసనకు పీడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాషా సంపూర్ణ మద్దతు తెలియజేశారు. పాఠశాలలో 306 విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు ఉపాధ్యాయలు మాత్రమే ఉన్నారని, దీంతో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు బదిలీ కావడంతో కేవలం ఇద్దరు టీచర్లతో పాఠాలు బోధించే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు. మండల ఎంఈఓను ఉపాధ్యాయులను నియమించాలని కోరగా దసరా తర్వాత విద్యా వాలంటీర్లను నియమించి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నాను విరమించారు. దసరా తర్వాత నలుగురు విద్యా వాలంటీర్లను ఇవ్వకుంటే ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పీడిఎస్ యు జిల్లా నాయకులు వీరేష్, దేవేంద్ర, సుదర్శన్, సిద్దు, అంజి, వీరేష్, శ్రీహరి, రామ్, అయ్యప్ప, మహిబు, రమేష్, తిమప్ప, షకీల్, రఫీ, విరుపాక్షి గ్రామ ప్రజలు బారి ఎత్తున పాల్గొన్నారు.



పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



ఎమ్మెల్యే జిఎంఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## ఎస్సీకళాశాల వసతిగృహం కొరకు ఎమ్మెల్యేకు వినతి

**కొత్తకోట, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** దినదిన అభివృద్ధి చెందుతున్న కొత్తకోట పట్టణంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులుకు కళాశాల హాస్టల్ వసతి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, అడ్డాకల్, ఇతర గ్రామాల నుండి వచ్చి కొత్తకోటలో చదువుకొని వెళుతున్నారు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ స్పందిస్తూ కొత్తకోట పట్టణంలో త్వరలో కళాశాలతో పాటు వసతి గృహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, రాజు, కొమ్ము సుజ్ఞానం, నాగభూషణం, సుభాష్,శాంతిరాజ్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

### - రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్

**గండిపేట, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** స్వచ్ఛత–సేవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ అన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్వచ్ఛత–సేవ, పచ్చదనం– పరిశుభ్రతపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇంటి ఆవరణలో, చుట్టు పక్కల ప్రాంతాలను కూడా శుభ్రం చేసుకోవాలని ఆయన తెలిపారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాలుపం చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సి పల్ ఛైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వచ్ఛత-సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



## డియుఎస్ యు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్..

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్ ఎస్ యూ ఐ తరపున అభ్యర్థులు గా ఉన్న అధ్యక్షులు, కార్యదర్శులు రోనాక్ ఖాత్రి, నమ్రత పాటు ఢిల్లీ లోని పలు కళాశాలలు, హాస్టల్ లలో తిరిగి ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికలకు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికల లో ఎన్ ఎస్ యు ఐ అభ్యర్థుల విజయం కోసం గొల్ల జాన్ తన అనుచరులతో కలిసి ఢిల్లీ లోని పలు యూనివర్సిటీలో, కళాశాలలో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం లో జాతీయ కార్యదర్శి అభిజిత్, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర కార్యదర్శి దత్తు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాయికిరణ్, సోహియల్, వెంకటేష్, ఇర్ఫాన్, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్..

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):** తెలంగాణ శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ సోమవారం వారి నివాసంలో కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





డాక్టర్ పి జె బాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ పి.జే బాబును సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, సెప్టెంబర్ 23(ప్రభాత ఉదయం):** కొత్తకోట మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబును దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి శాలువాతో సత్కరించి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ చర్చిని సందర్శించిన రాజేంద్రనగర్ పాస్టర్లు

**మెదక్, సెప్టెంబర్23(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన పాస్టర్లు సోమవారం మెదక్ చర్చ్ ను సందర్శించారు. చర్చిలో రాజేంద్రనగర్ మండల పాస్టర్ల ఆరోగ్యం కోసం , సంఘాల నిర్మాణం కోసం, విశ్వాసుల కుటుంబాల కోసం ప్రార్థనలు చేశారు.

### రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు :

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేంద్రనగర్ మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సిహెచ్ జాన్ మోజెస్ ఆరోగ్యం కోసం పాస్టర్లు మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



మెదక్ చర్చి వద్ద...

రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యాన్ని , ఆదరణను ప్రసాదించాలన్నారు. ప్రార్థించిన వారిలో పాస్టర్లు కె. సుందర్ పాల్, ఎన్. రాజారామ్, సీహెచ్ సునీల్ సామ్యూల్, జాలిగం పాల్ పరమేశ్వర్, జాన్ వెస్లీ, పాల్ దేవరాజ్, బట్టు శ్రీకాంత్, బ్రదర్ డానియెల్ పాల్గొన్నారు.

## పాఠశాలను శుభ్రం చేస్తున్న చిన్నారులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్23(నమస్తే ఉదయం):** సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పాఠశాల లోకి నీరు రావడంతో ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలను శు



ఉప్పర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో పనులు చేస్తున్న చిన్నారులు

భ్రం చేసుకున్నారు. వర్షానికి తడిసిన పుస్తకాలను ఎండలో పెట్టి వాటిని సరి చేశారు.

చిన్నారులు పనులు చేస్తున్న విషయాన్ని చూసిన స్థానికులు పాఠశాలలో సిబ్బంది లేరా అంటూ ప్రశ్నించారు.







## ఆశ్రయ్ ఆకృతి ఆధ్వర్యంలో

# 'ఇన్ క్లూజివిటీ & అవేర్నెస్ వాక్'

**హైదరాబాద్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** వినికిడి లోపాలతో బాధపడుతున్న వ్యక్తుల శ్రేయస్సు కోసం అంకితమైన ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ అంతర్జాతీయ సంకేత భాషల (Sign Languages) దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఉదయం సైనథాన్ 2024 పేరిట 'వాక్ ఫర్ ఇన్క్లూజివిటీ & అవేర్నెస్' నిర్వహిం చింది. "వాక్ ఫర్ ఇన్ క్లూజివిటీ"అనే ఇతివృత్తంతో నిర్వహించిన సైనథాన్ 2024 అందరి భాగస్వామ్యంతో ఉత్సాహంగా సాగింది. భారతీయ సంకేత భాష (Indian Sign Language) యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, కమ్యూనికేషన్ అంతరాలను తగ్గించడం, వినికిడి లోపం ఉన్నవారి హక్కులను కాపాడటం ఈ కార్యక్రమం లక్ష్యం. బధిరులకు సంబంధించిన ఈ అర్థవంతమైన కార్యక్రమానికి మద్దతుగా విద్యార్థులు, కార్పొరేట్ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, దాతలు, పిల్లల తల్లిదండ్రులతో సహావివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆశ్రయ్ ఆకృతి ప్రతినిధుల సాదర స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్వాల్కమ్ టెక్నాలజీ & పేటెంట్ కౌన్సెల్ సీనియర్ డైరెక్టర్ నితిన్ శర్మ పాల్గొన్నారు.

గౌరవ అతిథులుగా స్టేట్ స్ట్రీట్ హైదరాబాద్ చైర్ పర్సన్ శ్రీ హరీష్ కుమార్ సిరపు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ బోర్డు సభ్యులు శ్రీ జెఎస్ఆర్ ప్రసాద్, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల విభాగం/ తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, డెల్ సీనియర్ డైరెక్టర్ మణి శ్యామ్ సుందర్, యునిసిస్ డైరెక్టర్ సునీత తంగెల్ల, ఆశ్రయ్ ఆకృతి వ్యవస్థాపకులు , డైరెక్టర్ డి. పి. కె. బాబు, ఇతర ప్రముఖ సంస్థల ప్రతినిధులు

శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. భారతీయ సంకేత భాషలో వెస్ట్ సభ్యుల అద్భుత జాతీయ గీతాలాపన కార్యక్రమం

వాతావరణాన్ని మార్చేసింది. దీని తరువాత భారతీయ సంకేత భాష, అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం, అంతర్జాతీయ బధిరుల వారం సంక్షిప్త పరిచయం వాటి ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. వినికిడి లోపం ఉన్నవారికి సంఘీభావం తెలుపుతూ 2 కిలోమీటర్ల సైన్ మార్చ్, సంకేత భాషా బుక్ లెట్, భారతీయ సంకేత భాష గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించిన స్లిప్ బ్రోచర్ ఆవిష్కరణ వంటివి ఈ సదస్సులో ముఖ్యాంశాలు. విద్య, న్యాయవాదం పట్ల నిబద్ధతను ప్రతిబింబించే మరో ముఖ్యమైన క్షణం ఇది. కార్యక్రమ నిర్వహణలో కార్పొరేట్ నాయకులు, పాఠశాల

ప్రతినిధుల కృషిని, వారి పని నిబద్ధతను గుర్తిస్తూ అతిథులు జ్ఞాపికలు అందజేశారు. దీని తరువాత విద్యార్థుల ప్రదర్శనలతో కూడిన ఉత్సాహభరితమైన టాలెంట్ షోకేస్ జరిగింది. మరో ఉత్సాహభరిత ఫ్లాష్ మాబ్ కార్యక్రమం సృజనాత్మకతకు, అందరి సమాన భాగస్వామ్యానికి అదనపు హంగులు అద్దింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరి సహకారం, కృషిని గుర్తిస్తూ పతకాలు, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ప్రముఖ అతిథులు చేసిన ప్రసంగాలు సమిష్టిగా వినికిడిలోపం ఉన్న వ్యక్తుల సమాన భాగస్వామ్యం, మద్దతుకు దోహదం చేశాయి. కమ్యూనికేషన్ అడ్డంకులను అధిగమించడానికి, అందరితో కూడిన భాగస్వామ్య సమాజాన్ని ఏర్పరచడానికి కొనసాగే నిరంతర ప్రయత్నాలను వారు ప్రోత్సహించారు.

ముఖ్య అతిథి, గౌరవ అతిథులు, శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, వివిధ పాఠశాలలకు చెందిన పాల్గొన్న వారందరికీ

కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమం ముగిసింది. ముఖ్య అతిథులు, ప్రముఖులు ఈ సామాజిక అంశానికి ఇస్తున్న మద్దతును, వారి నిబద్ధతను వక్తలు కొనియాడారు. భారతీయ సంకేత భాష పట్ల ఐక్యత, అవగాహన ప్రదర్శిస్తూ ఒక బలమైన సందేశంతో ఆదివారం కార్యక్రమం ముగిసింది. వినికిడి లోపం ఉన్న వ్యక్తుల కోసం అవగాహన, సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి విభిన్న ప్రజలను ఒకచోట చేర్చి సైనథాన్ 2024 అద్భుతమైన విజయాన్ని సాధించింది. కమ్యూనికేషన్, ప్రజల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ హాజరైన వారందరిపై ఈ కార్యక్రమం శాశ్వత ప్రభావాన్ని చూపింది.

సైనథాన్ 2024ను మరపురాని అనుభవంగా మార్చడంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆశ్రయ్ ఆకృతి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు గ్యాస్ సిలిండర్లు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్,




కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

## మహిళలను లక్షాదికారులను చేయడమే

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**కొత్తకోట, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** మహిళను లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,వారిని అన్ని రకాలుగా ఆదుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలి కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా 500కే గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అలాగే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్యెల్యే జిఎంఆర్ అందజేశారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ 500కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకాన్ని మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. గత పాలకులు 2014 నుండి 7 లక్షల కోట్ల అప్పులు చేస్తే మన ప్రభుత్వం నెలకు 5000 కోట్ల రూపాయలకు పైగా మిత్తిలు కడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేస్తున్నారని, 250 కోట్ల రూపాయలు మహిళల కొరకు ప్రభుత్వ భరిస్తుందని తెలిపారు. రేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డులు కూడా వచ్చే నెలలో రెండు కలిపి ప్రతి ఒక్కరికి ఫ్యామిలీ కార్డు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు దసరా పండుగ రెండు నుంచి పార్టీలకు అతీతంగా ఇవ్వబోతున్నామని చెప్పారు.

కానాయపల్లి గ్రామ ఆర్అండ్ఆర్ సెంటర్‌లో సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో ఇద్దరు మంత్రులు రాబోతున్నారని అన్నారు. మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మన సాయ సహకారాలు అందించలని కోరారు. నేను లాయర్‌గా ఎన్నో కోట్ల సంపాదన ఉన్న అన్ని వదులుకొని ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన కొత్తకోట మండల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగ ప్రశాంత్, మున్సిపల్ చైర్మన్ సుకేషీనివిశ్వేశ్వర్, వైస్ చైర్మన్ జయమ్మ, కౌన్సిలర్లుపద్మ అయ్యన్న, రామ్మోహన్ రెడ్డి,మిషేక్, మండల పార్టీ అధ్యక్షులు బీచుపల్లి, ప్రధాన కార్యదర్శులు బోయేజ్,కృష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు మేస్త్రి శీను, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సాక బాల నారాయణ,ఎండి లతీఫ్, సలీం ఖాన్, సంద వెంకటేష్, సుజ్ఞానం నవీన్, అమ్మపల్లి బాలకృష్ణ,జే కే రాజు, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## దేశాన్ని బలోపేతం చేయడానికి బిజెపిని బలపరచాలి : రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్

**శంషాబాద్, సెప్టెంబర్ 23( నమస్తే ఉదయం):** భారతదేశాన్ని మరింత బలోపేతం చేసి ప్రపంచంలో అగ్ర గామిగా నిలపడం కోసం భారతీయులందరూ భారతీయ జనతా పార్టీని బలపరచాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నారగోని మల్లారెడ్డి పిలుపునిచ్చారు . శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో పెద్ద తుప్ప గ్రామంలో సోమవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమా నికి డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్. మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారత దేశంలో అనేక సవాళ్లను ఎదుర్కో వాల్సి ఉన్నదని దానికోసం దేశ ప్రజలందరూ మానసికంగా సిద్ధం కావాలని సూచించారు.



శంషాబాద్ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో కూడా పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదని అన్నారు. దేశ పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి బేషరతుగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం సుస్థిరంగా ఉంటుందని కుహనా సెక్యులర్ వాద పార్టీలతో దేశానికి ముప్పు ఏర్పడుతుందని అన్నారు. దేశంలో రాజకీయాలు చేస్తూ విదేశీ శక్తులకు తొత్తులుగా మారుతున్న వారిని గుర్తించి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య నేతృత్వంలో శంషాబాద్‌లో పార్టీ బలోపేతంగా మారుతున్నదని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు బిగించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ. శివారెడ్డి. వెంకటేష్ చారి. శంకర్. డి. రాజు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్‌కు
వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఎన్. దనుంజయ

## బాబుల్ రెడ్డి నగర్ బస్తీలో
# రోడ్లు బాగు చేయండి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్23(నమస్తే ఉదయం):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో సీసీ రోడ్లు బాగుచేయాలని , వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలని కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్. దనుంజయ కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు ధనుంజయ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. బాబుల్ రెడ్డి నగర్ ను ఆనుకుని ఉన్న నరస బాయ్ కుంట చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ ఓం ప్రకాష్, బస్తీ పెద్దలు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధన సంస్థ(ఐఐఆర్ఆర్) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్23(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్)లో సోమవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. సోమవారం సంస్థలో శుభ్రం చేసిన శాస్త్రవేత్తలు, ఉద్యోగులు అనంతరం




రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థలో
స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు

రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సునీత కోట మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. కార్యక్రమంలో జస్వంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగి నాలను సర్వే చేసి కాపాడాలి
### కె.ఎస్. దయానంద్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్23(నమస్తే ఉదయం):** బుద్వేల్ నుంచి డైరీ ఫార్మ్, ఉప్పర్ పల్లి, చింతల్ మెట్ మీదుగా మీరాలం చెరువు వరకు ఉన్న ఫిరంగి నాల ను సర్వే చేసి కాపాడాలని మాజీ కౌన్సిలర్ కె. ఎస్ దయానంద్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ ను కలసి ఫిర్యాదు చేశారు. బుద్వేల్ ఫిరంగి నాలపై నిర్మాణాలు వెలిశాయన్నారు. హైదర్ గూడ సంజీవని కాలనీ లో ఫిరంగి నాలపై పెద్ద పెద్ద నిర్మాణాలు. చేస్తున్నారన్నారు.



**మూసి బఫర్ జోన్ ఆక్రమణలను తొలగించాలి :**

బుద్వేల్ నుంచి ఉప్పర్‌పల్లి, హైదర్ గూడ, అత్తాపూర్ వరకు గల మూసి పొడవున ఆక్రమణలను తొలగించాలన్నారు. వీటన్నిటి పై సర్వే చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



డాక్టర్ పి జె బాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ పి.జే బాబును సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** కొత్తకోట మండల మాజీ జెడ్పీటిసి డాక్టర్ పి జె బాబును దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి శాలువాతో సత్కరించి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్ఐ మల్లేష్

**లైంగిక వేధింపులపై మౌనం వీడండి**
**పోలీస్ సహాయం పొందండి**
**పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై అవగాహన సదస్సులో గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్**



**గట్టు, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):**
బాలికల మంచి భవిష్యత్తు కు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పడాలని ఎస్ఐ గట్టు కేటి మల్లేష్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బాలికలపై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారం ఉంది, అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తులో వచ్చే జాబ్స్ కోల్పోవడం, స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు గట్టు ఎస్సై కేటీ మల్లేష్ ఆద్వర్యంలో గట్టులోని TSWRS స్కూల్‌లో నిర్వహించిన పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై అవగాహన సదస్సుకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... బాలికల బంగారు భవిష్యత్తు కు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు. బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని , శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు.

బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడంతో పాటు భవిష్యత్తులో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్‌లకు అర్హతలు కోల్పోతారని, అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తన లో వచ్చే మార్పులను గమనించాలని,రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని,తల్లీ దండ్రులు పిల్లలతో రోజు మాట్లాడుతూ వారి సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయి విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. బాలికలు లేదా మహిళలు

ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షి టీం నం 8712670312 లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు.జిల్లా లో బాలికలు, మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది, అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.

# నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్**



ఆబ్కారీ సీఐ గణపతి రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):**
గ్రామాలలో అక్రమంగా కల్తీకల్లు ను నిర్వహిస్తూ ప్రజల అనారోగ్యానికి కారకలవుతున్న వారిపై, అల్ప్రాజోలం సిహెచ్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా గ్రామాలలో విక్రయిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. కల్తీకలును అరికట్టాలని సోమవారం గద్వాల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకార్యాలయంలో అబ్కారీ సీఐ గణపతి రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.....గ్రామాలలో యధేచ్చగా కల్తీకల్లు విక్రయించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, కల్తీ కల్లుకు బానిసలైన వారు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా కల్తీకల్లు విక్రయిస్తున్న ఆబ్కారీ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.

అల్ప్రాజోళం, సిహెచ్‌లను కల్లులో కలిపి కల్తీకల్లు నిర్వహిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వ హించి, ఖఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వాటిని వెంటనే ఆపేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో యదేచ్ఛగా గంజాయికి బానిసలై అనేక అసాంఘిక కార్యక్రమాలకు యువత పాల్పడుతున్నారని దృష్టి సారించాలన్నారు. గంజాయి వాడి యువత ఉన్మాదంతో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో వరుసగా లైంగిక వేధింపుల కేసులు నమోదవుతున్నాయని ఇలాగే వదిలేస్తే దీనికి బానిసలు అయిన యువత దుర్మార్గంగా ప్రవర్తించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు ప్రేమ్ రాజ్,రంగస్వామి, వెంకట్ రాములు,వెంకటేష్, రోషన్న, ఆశన్న,అమ్రేష్, ఎల్లేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలతో రోడ్డున పడ్డ పేదలకు తక్షణమే ప్రభుత్వం పరిహారం చెల్లించాలి :-ఈటెల

**కాంగ్రెస్ ప్రభుత్వంలో కుమ్ములాటలు బయట పడకుండా ఉండేందుకు హైడ్రా పేరుతో డైవర్షన్ చేస్తున్నారు : ఎంపీ ఈటెల**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం):**
కూకట్‌పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను కనీస



బాధితులతో మాట్లాడుతున్న
మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్కనపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాన్సిమియగూడ పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న మున్సిపల్ కమిషనర్

**శంషాబాద్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం):** నగర శివారు లోని గ్రామపంచాయతీలను సమీపంలోని పురపాలక సంఘాలలో విలీనం చేస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గాన్సిమియగూడ గ్రామపంచాయతీ రికార్డులను శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ మండలం లోని గాన్సీమియాగూడ గ్రామంతో పాటు చిన్న గోల్కొండ. పెద్ద గోల్కొండ హమీదుల నగర్. కొత్తగూడ. బహదూర్ గూడ గ్రామ పంచాయతీలను శంషాబాద్ పురపాలక సంఘంలో విలీనం చేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ



చేసింది. దీనితో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు సోమవారం ఘూన్సీమియా కూడా గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి వద్దనుండి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఇకపై ఇక్కడ జరిగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పొరపాలక సంఘం పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మున్సిపల్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రికార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ఘాన్సిమియగూడ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుంటున్న శంషాబాద్ మున్సిపల్ కమిషనర్

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733